ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -103 పేజీలు - 08 వెల - 04/- సోమవారం 27 జనవరి 2025





## బ్రాండ్ ఏపీ తో పురోగతి వైపు..

- వైకాపా హయాంలో అంతా విధ్వంసం
- అందుకే ప్రజలు ఎన్డీయే పాలనను కోరుకున్నారు.
- 2047 నాటికి రూ.305 లక్షల కోట్లకు రాష్ట్ర ఆర్థికవ్యవస్థ
- గణతంత్ర దినోత్సవంలోగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- ఏపీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ..
- విజయవాడలో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ నజీర్
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న
- సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఆంధ్ర ప్రగతి జనవరి 26:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. మిగతాది 2లో...

## ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు

- జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సందేశం
- జనసైనికులకు, వీరమహిళలకు పవన్ బహిరంగ లేఖ
- అనవసర వివాదాల జోలికి వెళ్లవద్దని సూచన



ఆంధ్ర ప్రగతి జనవరి 26:
జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పార్టీ శ్రేణులకు కీలక సందేశం అందించారు. ప్రియమైన జనసైనికులకు, వీరమహిళలకు, జనసేన నాయకులకు నా హృదయపూర్వక నమస్కారం... అంటూ బహిరంగ లేఖ రాశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-టీడీపీ-బీజేపీలతో కూడిన ఎన్డీయే కూటమి సాధించిన అద్వితీయ ఘనవిజయం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ సాగించిన నిరంకుశ పాలనపై, పాలకుల అవినీతిపై, సంఘ విద్రోహ చర్యలపై, చట్టసభల్లో వారు చేసిన జుగుప్సాకర వ్యవహార శైలిపై, శాంతిభద్రత వైఫల్యాలపై ప్రజలు విసుగుచెందారని పవన్ పేర్కొన్నారు. “అభివృద్ధికి తావులేకుండా చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గామిగతాది 2లో...

## త్వరలో పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు




గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి రాష్ట్ర వ్యాప్తంగా 1.14 లక్షల గృహ నిర్మాణాలు పూర్తయ్యాయన్న మంత్రి ఫిబ్రవరి 1న సీఎం చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్లు అప్పగింత

## ఐడెంటిఫికేషన్ పరేడ్ లో సరైనవ్యక్తినే గుర్తించాను : రఘురామ

గత ప్రభుత్వ హయాంలో సీఐడీ కస్టడీలో రఘురామకు చిత్రహింసలు

కామేపల్లి తులసిబాబుపై రఘురామ అనుమానం

గుంటూరు జిల్లా జైలులో ఐడెంటిఫికేషన్ పరేడ్

రఘురామ ముందుకు తులసి, భారీ పర్సనాలిటీ ఉన్న కొందరు వ్యక్తులు

నిందితుడ్ని గుర్తించానన్న రఘురామ






## రాజ్ భవన్ లో ఎట్ హెూం...

- హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...
- రిపబ్లిక్ డే వేడుకల అనంతరం విజయవాడలో ఎట్ హెూం కార్యక్రమం
- హాజరైన కూటమి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు
- అతిథులకు అల్పాహార విందు ఇచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్

ఆంధ్ర ప్రగతి జనవరి 26:
రిపబ్లిక్ డే వేడుకలు ముగిసిన అనంతరం, విజయవాడ రాజ్ భవన్ లో ఎట్ హెూం కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వ ప్రముఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేశారు
మిగతాది 2లో...

## ఏటికొప్పాక బొమ్మలతో ఏపీ శకటం...

కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: పవన్ కల్యాణ్

ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటం ప్రదర్శన

రాష్ట్రం గర్వించదగిన అంశం అంటూ పవన్ స్పందన



ఆంధ్ర ప్రగతి జనవరి 26:
ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటాన్ని ప్రదర్శించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఏపీకి సంబంధించి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏటికొప్పాక లక్క బొమ్మలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన శకటం ప్రదర్శించడం రాష్ట్రం గర్వించదగిన అంశం అని పేర్కొన్నారు. మిగతాది 2లో...

## నారీశక్తి కి ప్రాతినిధ్యం..

సత్తా చాటిన సైన్యం కవాతు

వికసిత భారత్ ఇతివృత్తంగా ఢిల్లీలో గణతంత్ర వేడుకలు

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇండోనేషియా అధ్యక్షుడు

ఆకట్టుకున్న సాంస్కృతిక, నృత్యాలు, సైనిక ప్రదర్శనలు

కనువిందు చేసినరాష్ట్రాల, శాఖల శకటాలు






## సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ

టెక్నాలజీ వాడకంలో సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ ముందంజలోనే

ఉండవల్లి నివాసంలో ఏఐ కెమెరాలతో ఏర్పాట్లు

సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించిన మంత్రి నారా లోకేశ్



# రాజ్ భవన్ లో ఎట్ హోం...

. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు, ఏపీ హైకోర్టు సీజే, జడ్జిలు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. ఎట్ హెూం సందర్భంగా గవర్నర్... అతిథులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగింది.







# ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు

మార్చడంతో... ప్రజలు అనుభవం కలిగిన, భావితరాల భవిష్యత్ గురించి ఆలోచించే నేతల కూడిన కూటమిపై నమ్మకం ఉంచారు. దాని ఫలితమే 94 శాతం విజయంతో 175కి 164 స్థానాలను ఎన్డీయే కూటమికి లభించాయి. అదే సమయంలో... జనసేన పార్టీ 100 శాతం స్ట్రయిక్ రేట్ తో... పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో ఓటమి అనేది లేకుండా అన్నింటినీ గెలుచుకుంది. ప్రజలు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నాం. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో... కేంద్రం సహాయసహకారాలతో చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల కాలంలో రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మారుమూల గ్రామాల్లో సైతం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. 5 కోట్ల మంది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు పాతికేళ్ల భవిష్యత్తు అందించాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో కూటమిలోని మూడు పార్టీల శ్రేణులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అనవసరమైన వివాదాల జోలికి, విభేదాల జోలికి వెళ్లవద్దు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై, కూటమి అంతర్గత విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలు వెల్లడించవద్దు, బహిరంగంగా చర్చించవద్దు. నేను ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు, ఇక ముందు కూడా అలాంటి రాజకీయాలు చేయను. నాకు తెలిసింది కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడం, నేను పుట్టిన నేలను అభివృద్ధి చేయడం మాత్రమే. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని మనస్ఫూర్తిగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మార్చి 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ భవిష్యత్ లక్ష్యాల గురించి సమగ్రంగా చర్చించుకుందాం" అంటూ పవన్ కల్యాణ్ తన లేఖలో పేర్కొన్నారు.

# ఐడెంటిఫికేషన్ పరేడ్ లో సరైనవ్యక్తినే గుర్తించాను

ఆంధ్ర ప్రగతి జనవరి 26:
ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును గత ప్రభుత్వ హయాంలో చిత్రహింసలకు గురిచేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కామేపల్లి తులసిబాబును పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. తులసిబాబును గుంటూరు కోర్టు మూడ్రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. అయితే, తులసిబాబు తానే తప్పు చేయలేదని చెబుతుండడంతో, నిందితుడ్ని గుర్తించేందుకు నేడు గుంటూరులో ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియకు రఘురామకృష్ణరాజు స్వయంగా హాజరయ్యారు. తన ముందు ప్రవేశపెట్టిన కొందరు వ్యక్తుల్లో ఆయన నిందితుడ్ని గుర్తించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గుంటూరు జిల్లా జైలులో ఐడెంటిఫికేషన్ పరేడ్ పూర్తయిందని వెల్లడించారు. జిల్లా జడ్జి సమక్షంలో నిందితుడ్ని గుర్తించానని తెలిపారు. ఈ పరేడ్ లో తన ముందు ఏడుగురిని ప్రవేశపెట్టారని, వారిలో... ఆ రోజు నా ఛాతీపై కూర్చున్న వ్యక్తిని గుర్తించానని రఘురామ స్పష్టం చేశారు. సుమారు గంటపాటు ఈ పరేడ్ జరిగిందని, న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇచ్చానని వివరించారు. సరైన వ్యక్తినే గుర్తించానని భావిస్తున్నానని చెప్పారు. "నేను గుర్తించిన వ్యక్తి (తులసిబాబు)చరిత్ర గుడివాడ వాళ్లకే కాదు, పక్కనున్న ప్రకాశం జిల్లా వాళ్లకు కూడా తెలుసు. అప్పట్లో సీఐడీ చీఫ్ గా ఉన్న సునీల్ కుమార్ రూమ్ లోకి వెళ్లాలంటే ఎవరైనా పర్మిషన్ తీసుకుని వెళ్లాలి... కానీ, ఇతడు డైరెక్ట్ గా డోర్ తీసుకుని వెళ్లేవాడు! సునీల్ కుమార్ రూమ్ లోకి ఇతడు ఎంటరైతే, అప్పటికే లోపల ఎవరైనా ఆఫీసర్లు ఉంటే వారు బయటికి వచ్చేయాలి... ఇతను వెయిటింగ్ కూడా చేసేవాడు కాదు... అత్యంత ఆత్మీయుడని సీఐడీ ఆఫీసంతా అనుకోవడం, నాకు చెప్పడం జరిగింది. పైగా, ఇతడ్ని లీగల్ అడ్వైజర్ గా కూడా తీసుకున్నట్టు పేపర్లో కూడా వచ్చింది. అతడు దరఖాస్తు చేసుకున్నాడట... మరి సునీల్ కుమార్ ఇతడి క్వాలిఫికేషన్ చూశాడో, ఇతడి పర్సనాలిటీ నచ్చిందో కానీ సెలెక్ట్ చేశాడు" అని వివరించారు.
కాగా, తులసిబాబుతో పాటు అదే ఎత్తు, అదే బరువుతో ఉండే కొందరు వ్యక్తులను ఈ ఐడెంటిఫికేషన్ పరేడ్ లో రఘురామ ముందుకు తీసుకువచ్చినట్టు తెలుస్తోంది. 2021లో తనను సీఐడీ అదుపులోకి తీసుకున్నప్పుడు, తన ఛాతీపై వంద కిలోలకు పైగా బరువున్న వ్యక్తి కూర్చున్నాడని కొందరు చెప్పారని, ఆ వ్యక్తిని తాను కామేపల్లి తులసిబాబు అని భావిస్తున్నానని రఘురామ పోలీసులకు తెలిపారు. తులసిబాబును గుర్తించేందుకు ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేయాలంటూ రఘురామ... ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ కు లేఖ రాశారు. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా జైలులో ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేశారు.

# బ్రాండ్ ఏపీ తో పురోగతి వైపు..

ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని పేర్కొన్నారు. ప్రభుత్వ పది సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని ఆయన వివరించారు.



# త్వరలో పేదలకు గ్రామాల్లో 3సెంట్లు

## గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ఆంధ్ర ప్రగతి జనవరి 26:
ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు అందజేస్తామని తెలిపారు. నిన్న ఆయన విజయవాడలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.14 లక్షల గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని చెప్పారు. ఫిబ్రవరి 1న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం తేతలిలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు లబ్దిదారుల చేతికి ఇంటి తాళాలు అందిస్తారని చెప్పారు. అదే రోజు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇళ్లకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయడం జరిగిందన్నారు. పీఎంఏవై కింద ఈ ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్రంలో ఏడు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

# ఏటికొప్పాక బొమ్మలతో ఏపీ శకటం...

## కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: పవన్ కల్యాణ్

ఏటికొప్పాక బొమ్మలకు ప్రాచుర్యం కల్పించాలని, కళాకారుల నైపుణ్యం ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. "రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి... రాష్ట్రానికి వచ్చే అతిథులకు ఇచ్చే జ్ఞాపికలలో ఏటికొప్పాక బొమ్మలను భాగం చేయడం జరిగింది. గతంలో ఈ బొమ్మల తయారీ కళలో నైపుణ్యం చాటినందుకు ఇద్దరు కళాకారులు రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. ఇవాళ ఏటికొప్పాక బొమ్మలతో కూడిన శకటాన్ని రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రదర్శించిడం కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ

**టెక్నాలజీ వాడకంలో సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ ముందంజలోనే**

**ఉండవల్లి నివాసంలో ఏఐ కెమెరాలతో ఏర్పాట్లు**

**సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించిన మంత్రి నారా లోకేశ్**



అత్యాధునిక సాంకేతికత వినియోగంలో ఎల్లప్పుడూ ముందుండే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా మరో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తొలిసారి కెమెరామెన్లు, వీడియోగ్రాఫర్లు లేకుండానే ఏఐ వ్యవస్థతో ప్రెస్ మీట్ నిర్వహించారు. కృత్రిమ మేధ సాయంతో ప్రెస్ మీట్ ను లైవ్ కవరేజీ అందించారు. దీనికోసం ఉండవల్లిలోని తన నివాసంలో ఏఐ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కావడంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేశ్ అంగీకరించలేదు. సొంత నిధులు వెచ్చించి లోకేశ్ స్వయంగా ఈ ఏర్పాట్లు చేయించారు. సమావేశ మందిరంలో నాలుగు కెమెరాలతో మల్టీవీడియో కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేశారు. హాల్ లోకి ఎంటరైన సీఎం చంద్రబాబు.. ఇందులోని ఓ కెమెరాకు సూచనలు ఇవ్వడంతో లైవ్ ప్రారంభమైంది. చంద్రబాబు దావోస్ పర్యటన విశేషాలు చెబుతుండగా.. సీఎంను కేంద్రంగా చేసుకుని, ఆయన సెంటర్ ఫ్రేమ్ లో ఉండేలా సర్దుబాట్లు చేసుకుంటూ ఏఐ వ్యవస్థ వీడియో ఔట్‌పుట్ ఇచ్చింది. కాగా, ప్రెస్ మీట్ లైవ్ కవరేజీకి దాదాపు 8 మంది కెమెరామన్లు, సిబ్బంది అవసరం.. అయితే, ఏఐ వ్యవస్థ ద్వారా ఒక్కరితోనే ఈ పనంతా చక్కబెట్టవచ్చు. దీంతో ప్రెస్ మీట్ జరుగుతున్న హాల్ లో వీడియోగ్రాఫర్ల హడావుడి, అనవసర గందరగోళం తప్పుతుంది.

# నారీశక్తికి ప్రాతినిధ్యం..

న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి జనవరి 26:
దేశ, విదేశాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో వికసిత్ భారత్ ఇతివృత్తంగా జరిగిన వేడుకలు దేశ సైనిక శక్తిని, సాంస్కృతిక వారసత్వాన్ని, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని చాటి చెప్పాయి. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియా ంతో ముఖ్య అతిథిగా విచ్చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలుత జాతీయజెండాను ఆవి ష్కరించి పరేడ్‌లో పాల్గొన్న త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.%వివిధ ప్రాంతాలకు చెందిన 5 వేల మంది జానపద కళాకారులు తొలిసారిగా వివిధ రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే 45 రకాల నృత్యరీతులను ప్రదర్శించారు. సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో 'జయతే జయ మహా భారతం' పేరిట ప్రదర్శించిన 11 నిమిషాల సాంస్కృతిక ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శకటం ఏటికొప్పాక చెక్క బొమ్మల తయారీని వివరించింది. యూపీ శకటం మహా కుంభ మేళా జరిగే విధానాన్ని ఆవిష్కరించింది. మొత్తం 31 శకటాలు మనగొప్పదనాన్ని చాటిచెప్పాయి. మన రక్షణ వ్యవస్థ పాటవాన్ని చాటే బ్రహ్మోస్, పినాక, ఆకాశ్ వంటి అత్యాధునిక క్షిపణులు, రాకెట్లను భారత సైన్యం ప్రదర్శించింది. భారత త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని ప్రదర్శించాయి. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' థీమ్‌తో దీనిని తయారు చేశారు. చరిత్రలో తొలిసారిగా 100 మంది మహిళలు శంఖం, నాదస్వరం వంటి సంప్రదాయ సంగీత వాయిద్యాలతో పరేడ్ నిర్వహించారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో నారీ శక్తికి ప్రాతినిధ్యం వహిస్తూ మహిళా అధికారులు పాల్గొన్నారు. డీఆర్‌డీవో నిర్వహించిన కవాతుకు మహిళా శాస్త్రవేత్త సునీతా జెనా నాయకత్వం వహించారు. సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 148 మంది మహిళలు, ఆర్పీఎఫ్ బృందం పరేడ్‌లో పాల్గొన్నాయి. ట్కరాష్ట్రపతి ముర్ముకు వందనం సమర్పించిన తొలి మహిళా అధికారిగా కెప్టెన్ డింపిల్ సింగ్ భాటి ప్రపంచ రికార్డు నెలకొల్పారు.

ఇండోనేషియన్ అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో ఆదివారం ఢిల్లీలోని ఘనమైన కర్తవ్య పథ్‌లో భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తిలకించారు. గడచిన ఏడు దశాబ్దాల్లో దేశంలో భారీ ఉత్సవానికి ఆయనతో పాటు కొంత మంది ప్రపంచ నేతలు హాజరయ్యారు. ఇండోనేషియా తొలి అధ్యక్షుడు సుకర్ణో తరువాత 75 ఏళ్లకు ఈ భారీ పరేడ్‌కు సుబియాంతో హాజరయ్యారు. సుకర్ణో 1950లో భారత తొలి గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సుబియాంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, కొంత మంది ఇతర ప్రముఖులతో పాటు దేశ రాజధానిలో కీలకమైన కర్తవ్య పథ్‌లో మహెూన్నత మిలిటరీ పరేడ్‌ను, సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు.
ఇండోనేషియా విదేశాంగ శాఖ మాజీ మంత్రి సుబియాంతో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన నాలుగవ ఇండోనేషియా అధ్యక్షుడు. ఆరుగురు క్యాబినెట్ మంత్రులు, సీనియర్ అధికారులు, అతిపెద్ద వాణిజ్య బృందంతో కలసి ఇండోనేషియా అధ్యక్షుడు నాలుగు రోజుల అధికార పర్యటనపై గురువారం రాత్రి భారత్‌కు చేరుకున్నారు. ఇండోనేషియా నుంచి 352 మంది సభ్యుల కవాతు, బ్యాండ్ బృందం కూడా గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్నది. విదేశాల్లో ఒక జాతీయ దినోత్సవ పరేడ్‌లో ఒక ఇండోనేషియా బృందం పాల్గొనడం ఇదే ప్రథమం. భారత్‌కు బయలుదేరే ముందు జకార్తాలో ఇండోనేషియన్ మిలిటరీ బృందం రిహార్సల్స్‌లో సుబియాంతో ప్రత్యేక ఆసక్తి కనబరచినట్లు తెలుస్తోంది. సుబియాంతో శనివారం ప్రధాని మోడీతో విస్తృత



స్థాయిలో చర్చలు జరిపారు. ఉభయ దేశాల మధ్య రక్షణ సహకారం విస్తరణపై దృష్టితో ఆ చర్చలు సాగాయి. కాగా, పరేడ్‌లో భారత్ తన సైనిక పటిమను ప్రదర్శించింది. దిగ్గజ కవాతు బృందాలు, క్షిపణులు, దేశీయ ఆయుధ వ్యవస్థలను పరేడ్‌లో ప్రదర్శించడమైంది. ప్రతి సంవత్సరం భారత్ తన గణతంత్ర దినోత్సవ వేడుకులు ప్రపంచ నేతలను ఆహ్వానిస్తుంటుంది. నిరుడు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథి కాగా, 2023లో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్ సిసి ఆ పరేడ్‌కు హాజరయ్యారు. కొవిడ్ 19 మహమ్మారి దృష్ట్యా 2021, 2022 సంవత్సరాల్లో గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథి ఎవరూ లేరు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం 27 జనవరి 2025

# నంద్యాల జిల్లాలో ఘనంగా

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు









**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 26:** ఆదివారం ఉదయం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరేడ్ మైదానంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణాతో కలిసి మైదానంలో పెరేడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పెరేడ్ మైదానంలో వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, అన్ని శాఖల జిల్లాధికారులు, ఉద్యోగులు, పోలీసులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాభివృద్ధిపై గణతంత్ర సందేశమిస్తూ నంద్యాల జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమానికి ఘనచరిత్ర కలిగివుందన్నారు. ఈ ప్రాంతంలో రేనాటి సూర్యచంద్రులుగా ఖ్యాతి గడించి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని, కఠినమైన కరువులో ఈ ప్రాంత ప్రజలను ఆదుకున్న అన్నదాత బుడ్డా వెంగళరెడ్డిని మనం స్మరించుకోవాలన్నారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 2024 జూన్ మాసం నుండి ఇప్పటివరకు ప్రజల నుండి వచ్చిన 8 వేల 216 అర్జీలలో 7 వేల106 సమస్యలను నాణ్యతగా పరిష్కరించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 489 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 3 వేల 633 విజ్ఞప్తులను రైతుల నుండి స్వీకరించి ఇప్పటివరకు 1483 అర్జీలను పరిష్కరించామని కలెక్టర్ వివరించారు. గత 12 సంవత్సరాల నుండి నిషిద్ధ జాబితాలో వున్న వివాదాస్పద భూములను పరిష్కరించి 547 మంది భూభాదితులకు చెందిన 96.66 ఎకరాల భూములను పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల్లో ఆరు అన్నా క్యాంటీన్లను ప్రారంభించి 5 రూపాయలకే రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తున్నామన్నారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించాలన్నారు. 2024 రబీసీజన్ లో 1 లక్ష 75 వేల హెక్టార్ల సాధారణ పంటల సాగు విస్తీర్ణానికి గాను ఇప్పటివరకు 1 లక్ష 39 వేల హెక్టార్లలో రైతన్నలు వివిధ పంటలను సాగుచేశారన్నారు. ఈ రబీలో పంట రుణాల కింద 2 వేల 200 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 81 వేల 600 మంది రైతులకు 1500 కోట్ల రూపాయల పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం జరిగిందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని తీసుకొచ్చి జిల్లాలో 40 డ్రోన్ లను 50 శాతం సబ్సిడీపై రైతులకు అందజేసామని కలెక్టర్ వివరించారు. 400 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుతో పాటు నూతనపంటలైన డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, ఉసిరి, అంజూర, జామ, అరటి నూతన వంగడాలను ప్రోత్సహించి పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. జల వనరుల రాజధాని అయిన శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగునీటి కాలువల ద్వారా గత ఖరీఫ్ లో 5 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించామన్నారు. ఈ రబీలో తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా 84 వేల ఎకరాలు, ఎస్సార్బీసీ ద్వారా లక్ష ఎకరాలు, కేసీ కెనాల్ కింద 90 వేల ఎకరాలు, సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 11 వేల 150 ఎకరాలు, చిన్ననీటి చెరువుల ద్వారా 7 వేల 113 ఎకరాల ఆరుతడి పంటలకు వారబంధీ పద్ధతిన మార్చి నెలాఖరు వరకు సాగునీటిని అందించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం కింద జిల్లాలో 2 లక్షల 16 వేల 111 మందికి 91 కోట్ల 82 లక్షల రూపాయలను పంపిణీ చేసామన్నారు. మినీ గోకులాలు పథకం క్రింద 850 పశువుల షెడ్లకు గాను 276 మినీ గోకులాల షెడ్లను పూర్తి చేశామన్నారు. 2024-25 సంవత్సరానికి జిల్లాలోని 1959 ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని ఒక లక్షా 52 వేల మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందచేశామన్నారు. ఈ ఏడాది ఆర్ అండ్ బి శాఖ ద్వారా మిషన్ పాట్ హెూల్ ఫ్రీ కింద 10 కోట్ల రూపాయలతో 429 కిలోమీటర్ల రహదారుల్లో గుంతలు పూడ్చే కార్యక్రమం పూర్తి చేసామన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా 86 కోట్ల రూపాయలతో 1026 సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి ఇప్పటివరకు 72 కోట్ల రూపాయలతో 851 రహదారుల పనులు పూర్తిచేసామన్నారు. దీపం-2 పథకం కింద 24 లక్షల రూపాయల సబ్సిడీతో 3 లక్షల 2 వేల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 101 సాక్షం అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లల ఎదుగుదలకు 12 రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ ను పంపిణీ చేసామన్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలన్నింటినీ 7 టూరిజం సర్క్యూట్లుగా విభజించి క్షేత్రాల ప్రాశస్త్యం, వాటి మధ్య దూరం తదితర వివరాలతో సైనేజ్ బోర్డులను ఏర్పాటు చేసామన్నారు. ?ప్రకాశం బ్యారేజీ నుండి శ్రీశైలం వరకు సీప్లేన్ డెమో విధానాన్ని ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద 7913 ఎకరాలను 915 మంది లబ్ధిదారులకు పట్టాలు జారీ చేసామని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యం ద్వారా అభివృద్ధి %-% పరిశుభ్రత ద్వారా ప్రగతి" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ఇక పై ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు నందించాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు దేశభక్తిపై ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో మొదటి బహుమతి శాంతినికేతన్, రెండవ బహుమతి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ బోడెమ్మనూరు, మూడవ బహుమతి ఎల్కెఆర్ హైస్కూల్, శకటాలకు సంబంధించి మొదటి బహుమతి ఏపీఎంఐపీ, హార్టికల్చర్, రెండవ బహుమతి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మూడో బహుమతి డిఆర్డిఏ, విద్యాశాఖ, ఎగ్జిబిషన్ స్టాళ్లకు సంబంధించి మొదటి బహుమతి హార్టికల్చర్, రెండవ బహుమతి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మూడవ బహుమతి డిఆర్డిఏ, డ్వామా అధికారులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. జిల్లా అభివృద్ధిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పంచాయతీరాజ్, వ్యవసాయం, స్త్రీ శిశు సంక్షేమం, కలెక్టరేట్ రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, గణాంక శాఖ, గ్రామ వార్డు సచివాలయాలు, టూరిజం శాఖలకు జిల్లా కలెక్టర్ రోలింగ్ షీల్డ్ లను అందజేశారు. సమాచార పౌర సంబంధాలు, స్త్రీ శిశు సంక్షేమం, ఉద్యాన శాఖ, వ్యవసాయం, డిఆర్డిఏ, డ్వామా, వైద్యం ఆరోగ్యం, తదితర శాఖల ప్రదర్శించిన ఎగ్జిబిషన్ స్టాళ్లను కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లు సందర్శించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలు ముగిశాయి.

**అలరించిన సాంస్కృతిక నృత్యాలు శకటాల ప్రదర్శన.**



## కళారాధన,దివ్యాంగుల సంక్షేమ సంఘం, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు.

ఆంధ్రప్రగతి నంద్యాల టౌన్ జనవరి 26: 76వ భారతదేశ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని, ఆదివారం కళారాధన, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం,ఐఎంఏ, లయన్స్ క్లబ్, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ



జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ, దివ్యాంగుల సంక్షేమానికి, కళలను, కళాకారులను ప్రోత్సహించడానికి, క్రీడల అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి అన్ని సంస్థలు తమ కృషిని కొనసాగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. పి. వి. రమణయ్య, ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్,నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరావు, కార్యదర్శి చలపతి, నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, రామయ్య, సరేలే కార్యదర్శి ఆలా మధు, దివ్యాంగులు, కళారాధన సభ్యులు పాల్గొన్నారు.

## పోడు భూములను సారవంతమైన పొలాలుగా మార్చిన తెలుగుగంగ.

**-జిల్లా చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26: ముళ్ళ కంపలు ముళ్లగడ్డి పిచ్చి మొక్కలతో నిండి ఉన్న నేలను తెలుగు గంగ జలాలు నేడు సారవంతమైన పోలాలుగా మార్చిందని తెలుగుగంగ ప్రాజెక్ట్ జిల్లా చైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని తెలుగు గంగ ప్రధాన కార్యాలయంలో ఆయన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం సౌభ్రాతృత్వ ఫలాలు ఆరుగాలం కష్టపడే అన్నదాతకు లభించినప్పుడే నిజమైన గణతంత్ర వేడుకలు అని జిల్లా చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 1983లో అప్పటి నందమూరి తారక రామారావు ఏర్పాటుచేసిన తెలుగుగంగ ప్రాజెక్టు 400 కిలోమీటర్లకు పైగా పొడవు ఉన్నదని ఉమ్మడి కర్నూలు కడప చిత్తూరు నెల్లూరు మీదుగా తమిళనాడు లోని పూండి జలాశయం వరకు విస్తరించి ఉందన్నారు. నంద్యాల జిల్లాలో ఒకవైపు కేసీ కెనాల్ మరోవైపు తెలుగు గంగ నీరు ద్వారా అన్నదాతలకు సాగునీరు అందించడం ద్వారా పంటల ఉత్పత్తి గణనీయంగా చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం వెలుగోడు రిజర్వాయర్లలో నీరు తక్కువ ఉన్నందున రైతన్నలకు విడతల వారీగా సాగునీరు అందిస్తున్నామని అన్నారు. తెలుగు గంగ అధికారులు ఇంజనీర్లు చైర్మన్ లు బ్లాకుల అధ్యక్షులు కమిటీ మెంబర్లు అందరూ 76వ గణతంత్ర దినోత్సవ జరుపుకుంటున్న సందర్భంగా రైతన్నలకు రెండు పంటలకు నీరు అందించేలా కృషి చేయాలని సమృద్ధిగా పంటలు పండినప్పుడే వారి జీవితాల్లో స్వాతంత్ర, గణతంత్ర ఫలాలు లబ్ధి పొందినట్లు అని అన్నారు.

## లోక కళ్యాణం కోసమే శ్రీ సుదర్శన యాగం.!

**-ఆధ్యాత్మిక కేంద్రం నంద్యాల. -సనాతన ధర్మమే భారతీయుల మనో బలం.**

**-21 హెూమాలు, 300 మంది దంపతులచే భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన, శ్రీ సుబ్రహ్మణ్యం యాగం.-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26: సనాతన ధర్మమే భారతీయుల మనో ధైర్యం, బలం అని , దృష్టి ధోషాలు, నర దృష్టి, శత్రు బాధలు, చెడు కలలు, అనారోగ్య సమస్యలు, అంతుచిక్కని మనో వ్యధ, తదితర రుగ్మతలకు ఔషదంగా, విశేష రీతిలో ఉపాసించే దైవం శ్రీ సుదర్శ మూర్తి అని, సర్ప, కాలసర్ప, సంతాన, పిత్ర, రాహు, కేతు ధోషాలు తొలగించి విశేష ఫలితాన్ని, జ్ఞానాన్ని అనుగ్రహించే దైవం శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి అని, ప్రీతిగా, అష్టనాగ, అశ్లేషా బలి పూజ సహిత శ్రీ సుబ్రహ్మణ్యం యాగం లోక కళ్యాణం కోసం సత్సంకల్పంతో నంద్యాల సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో ఐదు రోజులుగా ఆలయ చైర్మన్ సముద్రాల సూరయ్య, ప్రధాన కార్యదర్శి వంకదార మధుసూదనరావు, ప్రధాన అర్చకులు యాదవల్లి కార్తికేయ శర్మల పర్యవేక్షణలో 21 హెూమాలు, 300 మంది దంపతులచే ఈ మహా యజ్ఞం, శ్రీ సుదర్శన యాగం నిర్వహించడం ఎంతో పుణ్య కార్యక్రమం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నవ నందులు, నవ నరసింహ క్షేత్రాల నిలయం, అష్టదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం, అద్భుత జల సంపన్నుడు మహానంధీశ్వరుడుతో పాటు అనేక శైవ, వైష్ణవ క్షేత్రాలు, నందవరం శ్రీ చౌడేశ్వరీ దేవి తదితర అమ్మవారి ఆలయాలకు నంద్యాల జిల్లా ప్రసిద్ధి అని, నంద్యాల పట్టణం పవిత్రమైన పుణ్యభూమి అని, జిల్లాలోని నూటికి 98 శాతం మంచివారి దీవెనలతో తన కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి ని నంద్యాల ఎంపీ గా గెలిపించారని జిల్లా ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో శ్రీ మహా సుదర్శన యాగ పూర్వక అష్ట నాగ అశ్లోషా బలి పూజ సహిత శ్రీ సుబ్రహ్మణ్య యాగ పూజలలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొని విశేష పూజలు చేశారు. అనంతరం పూర్ణహుతి క్రతువులో పాల్గొన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి పూర్ణకుంభ స్వాగతం పలికి యాగం అనంతరం ఆలయ చైర్మన్, ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో సన్మానం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## గణతంత్ర సాంస్కృతిక ప్రదర్శనలో ప్రభంజనం సృష్టించిన శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు.






ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 26: నంద్యాల గవర్నమెంట్ డిగ్రీ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్ నందు జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో సంస్కృతిక ప్రదర్శన లో ప్రథమ బహుమతి పొందిన శ్రీ శాంతివికేతన్ సిబిఎస్ స్కూల్ వారు మొదటి బహుమతి గెలుచుకొని జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణయా మరియు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా,ఎస్డిపిఓ ఎం. జావలి ఆల్ఫోన్స్ ఐపీఎస్ వారి చేతుల మీదుగా ప్రథమ బహుమతి శాంతినికేత అధినేత సుధాకర్ మరియు వారి యొక్క విద్యార్థులు బహుమతి అందుకున్నారు. నంద్యాల జిల్లాలోని పేరెట్ గ్రౌండ్లో నిర్వహించిన 76వ గణతంత్ర వేడుకల్లో సుమారు 200 మంది విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రదర్శన నిర్వహించడం తో పాటు విద్యార్థులలో దేశభక్తిని పెంపొందింపజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారి మరియు జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా శాంతినికేతన్ అధినేత సుధాకర్ కు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ఇతర పాఠశాలకు ఆదర్శప్రాయం గాని నిలవడంతో పాటు విద్యార్థి దశలో విద్యార్థులకు దేశభక్తిని పెంపొందింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పోలీసు శాఖ మరియు వివిధ శాఖ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## కుబ్రా షాదీఖానా పై వైసిపి నాయకుల కుట్రలను

# నంద్యాల ప్రజలే తిప్పికొడతారు



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:

నంద్యాలలో ఎన్నడూ లేని విధంగా కోటి రూపాయల నిధులను మంజూరు చేసి కుబ్రా షాదిఖాన పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసి సహకరించిన రాష్ట్ర మంత్రి ఫరూక్ ని అభినందించకుండా అయన పై బురదజల్లే ప్రయత్నం ప్రతిపక్ష వైసిపి నాయకులు చేస్తున్నారని మండిపడ్డారు.ముస్లిం మైనారిటీల సంక్షేమం జరుగుతుంటే ఓర్వలేక కోర్టు కేసులంటూ నిర్మాణ పనులను ఆపాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్న వైసీపీ నాయకులకు ముస్లిం సమాజం పై ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుంది.నంద్యాల పట్టణంలో సాయిబాబా నగర్ నందు గల కుబ్రా షాదీఖానా ఆవరణలో కుబ్రా షాదీఖానా కమిటీ అధ్యక్షులు హాఫిజ్ అంజాద్ భాష అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాఫిజ్ అంజాద్ భాష సిద్ధికి మాట్లాడుతూ నూనెపల్లె ముస్లిం సోదరుల కోసం 2002లో అప్పటి ఎమ్మెల్యే ఎన్ ఎండి ఫరూక్ స్థల సేకరణ చేసి నిధులు కేటాయించి కుబ్రా షాది ఖానా నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. 2004 నుండి 2024 వరకు గత పాలకులు తమ పార్టీ అనుచరుల చేత కుబ్రా షాదీఖానాభివృద్ధికి సహకరించకపోగా 2019లో అప్పటి రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి ఫరూక్ షాదీఖానా అభివృద్ధి కొరకు 25లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. గత వైసీపీ ఎమ్మెల్యే ఆ నిధులను దారిమళ్లించి ఎటువంటి అభివృద్ధి చేయ్యకుండా ముస్లిం సంక్షేమం ఉపయోగించుకోవాల్సిన షాది ఖానా ఆదాయంతో తమ జేబులు నింపుకొని ముస్లిం సమాజనికి ద్రోహం చేశారన్నారు. కుబ్రా షాధిఖానా పునర్నిర్మాణానికి కుబ్రా షాది ఖానా స్టేటస్ కో కి ఎటువంటి సంబంధం లేదన్నారు. అదే విధంగా కుబ్రా షాదీఖానా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 20 ఏళ్లల్లో ఒక నూతన షాదిఖానా నిర్మించకపోగా ఉన్న షాదీఖానాలను అభివృద్ధి చేయ్యకుండా మంజూరైన నిధులను దారి మళ్లించిన వైసీపీ నాయకులు నేడు చంద్రన్న ప్రభుత్వం గెలిచిన ఆరు నెలల్లోనే రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి ఫరూక్ రాష్ట్రంలోనే మొదటిసారిగా దాదాపు కోటి రూపాయల నిధులను మంజూరు చేసి కుబ్రా షాదిఖాన అభివృద్ధికి శంకుస్థాపన చేయడం జరిగింది. గత 20ఏళ్ళల్లో ఎప్పుడు జరగని విధంగా ఎవరైనా అభివృద్ధి చేస్తుంటే హర్షించాలే గాని ఇలా కోర్టు కేసులంటూ అసత్య వార్తలను అవాస్తవాలను ప్రచారం చేస్తూ అభివృద్ధిని అడ్డుకోవాలని వైసీపీ నాయకులు తమ అనుచరుల చేత తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇక్కడైనా తప్పుడు వార్తలు అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని వైసిపి నాయకులను హెచ్చరించారు. ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నందుకే నంద్యాల ప్రజలు గత ఎన్నికల్లో చికొట్టిన వైసిపి నాయకులకు ఇంకా బుద్ధి రాకపోవడం బాధాకరమన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి ఫరూక్ నాయకత్వంలో కచ్చితంగా కుబ్రా షాధికాన పునర్నిర్మాణం పూర్తి చేసి తీరుతామని కమిటీ సభ్యులు ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లిం జేయేసి నాయకులు మౌలాన అబ్దుల్ సలాం , అబ్దుల్ గఫార్ మరియు కుబ్రా షాదీ ఖానా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బొల్లవరం లో

# తాగునీటి సమస్య



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 26: మహానంది మండలంలోని బొల్లవరం గ్రామంలో త్రాగునీటి సమస్య తలెత్తింది. శివ రామాలయం వద్ద ఉన్న బోరు రెండు వారాల నుంచి పని చేయడం లేదని అది నేటికీ కూడా మరమ్మతులకు నోచుకోలేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. దీంతోపాటు గ్రామంలోని ఎంపీ యూపీ పాఠశాల పక్కన డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయడం కోసం గుంత తీయగా త్రాగునీటి పైప్లైన్ దెబ్బతిని త్రాగునీరు రావడంలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి త్రాగునీరు అందించాలని కోరుతున్నారు. గ్రామాల్లో త్రాగునీటి విషయమై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ఆరోహణలో వెలువెత్తుతున్నాయి. మండల స్థాయి అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. కనీసం జిల్లా స్థాయి అధికారులు అయినా స్పందించి చర్యలు తీసుకుంటారని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈనెల 30వ తేదీన గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. అప్పటికైనా తాగునీటి సమస్యను పరిష్కరిస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.






ఆంధ్రప్రగతి నంద్యాల జనవరి 26:

76 వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి లిముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. భారతదేశం లో గణ తంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవం గా ఘనంగా నిర్వహించుకుంటున్నాం1950 జనవరి 26 లో భారత ప్రభుత్వ చట్టాని కి బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలన కు మార్చుడాన్ని భారత గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ సభలో1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. జనవరి 26 నే ఇందుకు చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారు.భారతదేశానికి సంబంధించిన రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను కాపాడుకుంటూ. ప్రాథమిక విధులను నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేద్దాం. రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన దేవుడిగా మనమందరము ప్రతి నిత్యము వారిని పూజించుకోవాలి ప్రధానమంత్రి మోడీ సవిధానాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది ఈ రాజ్యాంగం వల్లనే ప్రధానమంత్రిని కాగలిగాను అని వారు మర్చిపోకూడదు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, మైనార్టీ సీనియర్ నాయకులు, చబోలి సలాం , అహ్మద్ హుస్సేన్, భాష తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## కలెక్టరేట్లో జాతీయ పతాకరణ ఎగురవేసిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 26:

76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం గావించిన తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమమైన మన రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు నిబద్ధత ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవి, నాగభూషణం, అన్ని సెక్షన్ల సూపరింటెండెట్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.




## అభిరుచి మధు ఆధ్వర్యంలో

# ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



ఆంధ్రప్రగతి నంద్యాల జనవరి 26: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు జిల్లా కార్యాలయంలో త్రివర్ణ పథకం ఎగరడం జరిగింది. మరియు శ్యామ్ విద్యా మందిర్ ప్రగతి స్కూల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అభిరుచి మధు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి మాట్లాడుతూ ఆ మహనీయుడు రాసినటువంటి రాజ్యాంగ అనుసారంగా మనము ఈరోజు నడుచుకోవడం జరుగుతుంది అంబేద్కర్ కు భారతీయ జనతా పార్టీ గొప్ప సముచిత స్థానం ఇవ్వడం జరిగింది. అని అభిరుచి మధు మాట్లాడడం జరిగింది ఎంతోమంది స్వాతంత్ర త్యాగఫలం అని కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామ్ విద్యా మందిర్ ప్రగతి విద్యా మందిర్ కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి కోదండరామిరెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు నిమ్మకాయల సుధాకర్ కాసేటి చంద్రశేఖర్ లక్ష్మారెడ్డి స్వామి రెడ్డి బాలచంద్రుడు మధు గోపాల్ గురుబ్రహ్మ లక్ష్మీ ప్రసన్న ఎర్రమల బాలముని తదితరులుగణతంత్ర వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

## చెంచు గిరిజనులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం బ్రాంచ్ వారి సహాయం.

**-ఎమ్మార్వో కేవీ శ్రీనివాసులు ఆదేశాలతో చెంచులకు సహాయం అందజేసిన శ్రీశైల బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్య.**







ఆంధ్ర ప్రగతి శ్రీశైలం జనవరి 26:

శ్రీశైలం శిఖరం వద్ద ఉన్న ఆదివాసి చెంచు గిరిజన గుడిసెలు సంక్రాంతి పండుగ తర్వాత అగ్నికి ఆహుతి అయ్యాయి ఈ విషయాన్ని గమనించిన స్థానిక శ్రీశైలం ఎమ్మార్వో మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు అయిన శ్రీ కె.వి శ్రీనివాసులు ఈ విషయాన్ని శ్రీశైలం రెడ్ క్రాస్ బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్య వారికి తెలియపరచారు. చెంచు గిరిజనులకు సాయం అందించడానికి జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల కి విషయం తెలియచేసి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ అనుమతితో శ్రీశైలం బ్రాంచ్ కి తర్పలిన్ పట్ట లను అలాగే రెడ్ క్రాస్ వారి కిచెన్ కిట్స్ అయిన వంట సామాగ్రి దుప్పట్లు బట్టలు పంపించడం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా చెంచు గిరిజన కుటుంబాల వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం బ్రాంచ్ తరఫున రెండు చెంచు గిరిజన కుటుంబాలకు వారికి తాత్కాలిక నివాసం కొరకు కావాల్సిన టార్పలిన్ పట్టాలు కిచెన్ కిట్స్ అయిన వంట సామాగ్రి బట్టలు అలాగే దుప్పట్లను డిప్యూటీ ఎమ్మార్వో రమణయ్య మరియు ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి వీఆర్వోలు చేతుల మీదుగా భాధిత చెంచు కుటుంబాల వారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో మరియు ఆర్ఐ మాట్లాడుతూ ఈ చెంచు కుటుంబాల వారికి రెవెన్యూ డిపార్ట్మెంట్ తరఫున ఈ మధ్యనే ఆర్థిక సాయం కూడా అందించడం జరిగిందనీ తెలియ చేశారు. అలాగే ఎమ్మార్వో శ్రీనివాసులు ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ శ్రీశైలం బ్రాంచ్ వారు చెంచు గిరిజనులకు కావాల్సిన ఇంటి సామాగ్రి తాత్కాలి నివాసం కొరకు తార్పాలెం పట్టలు దుప్పట్లు పిల్లలకు నూతన వస్త్రాలు చెంచు గిరిజనులకు అందించి సహాయం చేయడం జరిగింది అని కావున రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ రెడ్ క్రాస్ శ్రీశైలం బ్రాంచ్ అధ్యక్షులు నాగ శేష గారు చుట్టు పక్కల ఉన్న చెంచు గూడేలకు వెళ్లి చెంచులకు అవసరమైన వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వారికి తాత్కాలిక నివాసం కొరకు కావలసిన తార్పాలిన్ పట్టలు అందజేస్తూ అలాగే వారికి అంబులెన్స్ తెప్పించి వైద్య సహాయం అందించి ఆదివాసి చెంచు గిరిజనులకు సహాయం చేస్తున్నారని కావున రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్యకు మరియు వారి సభ్యులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలిపారు. అలాగే బిజెపి నాయకుడు సోమిశెట్టి మల్లికార్జున వారు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా శ్రీశైలం బ్రాంచ్ వారు శివరాత్రి ఉగాది పర్వదినాల్లో నల్లమల అటవీ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు టానికులు భక్తులకు చెంచు గిరిజనులకు అందజేస్తున్నారని అలా గిరిజన బిడ్డలకు అవసరమైన వైద్య సహాయం చేస్తున్నారని వారు చేస్తున్న సేవలకు విలువ కట్టలేమని తెలియజేశారు. అలాగే చెంచు గిరిజనులు కూడా కాళి బూడిద అయిపోయిన తమ ఇళ్లను చూపిస్తూ ప్రస్తుతం తాత్కాలిక నివాసం కొరకు కావాల్సిన సామాగ్రిని అందజేసినందుకు రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నాగ శేషయ్య సభ్యులు రవికుమార్, సోమిశెట్టి మల్లికార్జున, ఎస్ భాస్కర్ అలాగే ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం నాయకులు ఆశీర్వాదం అలాగే రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ యుగంధర్ రెడ్డి వీఆర్వో వెంకటరమణ నాగచంద్రుడు బాలకృష్ణ మొదలైన వారు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం 27 జనవరి 2025

## మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.






ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 26:నంద్యాల పట్టణం నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ హలీమా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల జండా ఆవిష్కరించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేషధారణలు అందరినీ అలరించాయి.
ఇటీవల జరిగిన మాథ్స్ అబకస్ జోనల్ స్థాయి పోటీలలో డివిజన్ స్థాయిలో ప్రతిమ బహుమతి సాధించిన విద్యార్థినికి, అందులో పాల్గొన్న విద్యార్థులకు, అలాగే బాలోత్సవంలో, ఐఎంఏ వారి ఉపన్యాస పోటీలలో పాల్గొన్న విద్యార్థులను వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

## నేడు కలెక్టరేట్లో ప్రజా వినతుల స్వీకరణ.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 26:ఈ నెల 27వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 27వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

### వాహనాలు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం -తహశీల్దార్ పి. రమాదేవి



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 26:
మహానంది మండలం బసాపురం గ్రామంలో అక్రమంగా గ్రావెల్ మట్టి తరలిస్తున్నారని ప్రజల ఫిర్యాదు మేరకు ఎస్సై రామ్మోహన్ రెడ్డితో కలిసి ఆ పరిసరాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తహశీల్దార్ పీ. రమాదేవి పేర్కొన్నారు.ఆదివారం ఆమె మాట్లాడుతూ..అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే మట్టి తరలిస్తున్న వారిని విచారణ చేస్తున్నామని, వారి వాహనాలను సాధనం చేసుకుని, కేసు నమోదు చేస్తామన్నారు.అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, సెలవు రోజుల్లో, రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎవరైనా ఇలాంటి అనుమతులు లేకుండా ఇటువంటి చర్యలకి పాల్పడితే, చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లా అబ్కారి శాఖ కు ప్రతిష్టత్మకమైన రోలింగ్ షీల్డ్ అవార్డు





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26: 76వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా పేరెడ్ మైదానం లో నిర్వహించిన రిపబ్లిక్ వేడుక ల సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ ని విజయవంతం గా అమలు పరిచినందకు అబ్కారి శాఖ జిల్లా అధికారి అయిన ఎస్. రవి కుమార్ కు మరియు వారి సిబ్బంది కి జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మరియు జిల్లా ఎస్పీ అభిజిత్ సింగ్ రాణా చేతుల మీదుగా షీల్డ్ ని బహుకరించి అభినందనలు తెలిపారు.

## విద్యుత్ ఏఈని కలిసిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు.



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 26:
మహానంది విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డిని నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ధనాల రవికాంత్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ పిఎన్ఎస్. రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బాల అకాడమీ మరియు రవీంద్ర విద్యా సంస్థల యందు ఘనంగా జరుపుకున్న 76వ గణతంత్ర ఉత్సవాలు







ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 26:
నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో జనవరి 26వ తేదీన అనగా ఆదివారము 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వారు మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి బాల వీరయ్య, రీజినల్ చైర్ పర్సన్ ఆర్. సి. నాగ శైలజ, జోనల్ చైర్ పర్సన్ శ్రీ లక్ష్మీ , ప్రెసిడెంట్ పుష్పలత, సెక్రటరీ ప్రసన్న, ట్రెజరర్ స్వర్ణలత,మెంబర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.ముందుగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత దేశనాయకుల చిత్రపటాలకు పూలమాలలను వేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ ఈ రోజున మనము రాజ్యాంగాన్ని తయారుచేసుకొని మన పరిపాలనను మనము ప్రారంభించిన రోజు అని కావున విద్యార్థులందరూ మన రాజ్యాంగాన్ని గౌరవించి పాటించి మంచి పౌరులుగా ఎదగాలని గణతంత్ర దినోత్సవం మరియు మన రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని గురించి పౌరులుగా మన బాధ్యతలను గురించి పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేశారు. వాసవి సేవా సంస్థ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి బాల వీరయ్య మాట్లాడుతూ మనదేశంలో ఒకప్పుడు ఎలాంటి కొరత ఉండేది కాదు ఆంగ్లేయుల పాలన వలన మన దేశ అభివృద్ధి కొంత కుంటుపడినది అయితే ఇప్పుడు మన దేశము అభివృద్ధిలో చాలా ముందుకు వెళుతున్నదని తెలియజేశారు. వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ ఆర్.సి. నాగ శైలజ మాట్లాడుతూ ఈరోజు మనమందరము గర్వించదగిన దినము అని ఆంగ్లేయుల పాలన నుండి మనము విడుదలను పొంది మనము మనమే పరిపాలించుకోవడం ప్రారంభమైన రోజు అని తెలియజేశారు. పాఠశాల చిన్నారులు దేశ నాయకుల వేషధారణలతో వచ్చి అందర్నీ అబ్బురపరిచారు. మరియు గణతంత్ర దినము యొక్క ప్రాముఖ్యతను గురించి అనేక ఉపన్యాసాలు ఇచ్చారు కార్యక్రమము అనంతరము వివిధ పోటీలలో ప్రతిభను కనబరిచిన పాఠశాల విద్యార్థులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు బహుమతులను అందజేయడం జరిగినది. వాసవి క్లబ్ వారికి పాఠశాల యాజమాన్యం వారు సన్మానం చేయడం జరిగింది. వాసవి వాసవి క్లబ్ వారు కూడా కరెస్పాండెంట్ రవీంద్రనాథ్ ని ప్రిన్సిపల్ మాధవీ లత ని సన్మానించారుఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తాం.

### అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. వి సుందరరామ రాజు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
దేశంలో రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అవతరిస్తుందని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి.సుందరరామరాజు పిలుపునిచ్చారు.
ఆదివారం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు అధ్యక్షతన నంద్యాలలోని శ్రీ వివేకానంద ఆడిటోరియంలో పార్టి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వి సుందర రామరాజు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తప్పించుకుంటుందని ఇది సరైన పద్ధతి కాదని , ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుని చిత్తశుద్ధి నిరూపించుకోవాలని , ఆయన ముఖ్యంగా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పోరాటం ముందుండి నడిపిస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రిలలో ఎక్కువమంది రాయలసీమ వాసులై ఉండి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చిత్తశుద్ధితో పనిచేయలేకపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు సాక్షిగా ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని ఆయన వాపోయారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు మూడు ప్రదేశాలలో శంకుస్థాపనలు చేసి కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేయడం తప్ప, నిరుద్యోగుల పట్ల, కడప జిల్లా అభివృద్ధి పట్ల ఎటువంటి ప్రేమ లేదని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో కేవలం ఓట్లు దండుకోవడానికి ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి తీరా అధికారం లేక వచ్చాక పరిశ్రమ ఉసే లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తే లక్షల ఎకరాలకు సాగునీరు మరియు త్రాగునీరు దొరుకుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అటువంటి ప్రయత్నాలు చేయకుండా సవతి తల్లి ప్రేమ చూపించడం సరైన పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచారని, అమలకు నోచుకోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం కూటమి ప్రభుత్వంకీ పరపాటిగా మారిందని వారు వాపోయారు. మహిళలకు భద్రత కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శిలు కోటపాటి సుబ్బమ్మ, హిమబిందు, అరుణకుమారి, అఖిల భారత విద్యార్థి బ్లాకు రాయలసీమ కన్వీనర్ సగిలీ రాజేంద్రప్రసాద్, ఏఐవైఎల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాధ్, స్టూడెంట్స్ బ్లాక్ నంద్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ , జిల్లా నాయకులు వనం వెంకటాద్రి, పుల్లయ్య , నేతలు శివ శంకర్, జమాల్, రవి, ప్రసాదు, మౌళాలి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంకల్ప పాఠశాలలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 26: నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందుగల శ్రీ సంకల్ప్ పాఠశాలలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి శ్రీ సంకల్ప్ పాఠశాలల అధినేత సుధాకర్ వారి సతీమణి శ్రీమతి రమ్య రెడ్డి , ప్రిన్సిపల్ ,బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సత్కరించారు.పెరేడ్ నిర్వహిస్తూ జాతీయ గీతాలాపనతో పతాకావిష్కరణ చేశారు. చైర్మన్ సుధాకర్ గణతంత్ర దినోత్సవ విశేషాంశాల గురించి విద్యార్థులకు సందేశమిచ్చారు.
దేశం పట్ల భక్తి, గౌరవం, క్రమశిక్షణ ప్రతి విద్యార్థి కలిగి ఉండాలని, ఆత్మ విశ్వాసంతో అకుంఠిత దీక్షతో, విద్యార్థి ఉన్నత స్థానంలో నిలవాలని, నేటి బాలలే రేపటి పౌరులైన మీరు మహనీయుల ఆదర్శ మార్గంలో నడవాలని. భారతమాత ముద్దు బిడ్డలుగా ఎదగాలని ఆకాంక్షించారు..ఆ తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు గాంధీజీ,నెహ్రూ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్ జాతీయ నాయకుల, దేశభక్తుల వేషధారణతో కనువిందు చేశారు.త్రివర్ణ రంగులతో పాఠశాల ఆవరణం తలపించింది.
విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గేయాలు, గీతాలు,నృత్యాలు, స్కిట్స్ ఏకపాత్రాభినయం, ఉపన్యాసాలు పిరమిడ్స్ విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. అందరికీ తీపి మిఠాయిలు పంచారు అంబరాన్ని అంటే సంబరాలతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ముగిసాయి. ఈ కార్యక్రమ విజయానికి తోడ్పడిన ప్రతివారికి పేరుపేరునా పాఠశాల యాజమాన్యం వారు ధన్యవాదాలు తెలిపారు.



# కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాల పై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కండి.

**-రైతు కార్మిక సంఘాల నేతల పిలుపు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను, కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకించాలని,కేంద్ర ప్రభుత్వం నూతనంగా జారీచేసిన వ్యవసాయ మార్కెట్ల జాతీయ విధాన చట్టం ప్రకారం మొత్తం విధానాలను వ్యవసాయాధారిత పరిశ్రమాధిపతులు, ఎగుమతి దిగుమతి దారులు, విదేశీ వ్యాపారులు రైతులు పంటలను స్వేచ్ఛగా కొనుగోలు చేయడం, నిల్వ చేసుకోవడం, ఎగుమతి చేసుకోవడానికి అనుకూలంగా మార్పులు చేసిందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాన్ని నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ట్రాక్టర్లు,బైకు లతో భారీ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం సర్కిల్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ అధ్యక్షత వహించగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రమేష్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు వెన్న బాల వెంకట్, దర్శనం లక్ష్మణ్, పి వెంకట లింగం సిఐటియు జిల్లా నాయకులు పి నరసింహ రత్నమయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు చౌడప్ప, రాంబాబు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మార్క్, డివైఎఫ్ఐ నాయకులు శివ, సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అనంతరం రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల విధానమే లేదు. వ్యాపారులు ఇష్టారాజ్యం అవుతుంది. ధరలు పడిపోయినప్పుడు రైతులను ఆదుకొనుటకు మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీములు ఇకపై ఉండవు. ప్రభుత్వాల కొనుగోళ్లు ఉండవు, ఆహార భద్రత చట్టానికి తావు లేదు, ఇప్పటికే ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తుంది. విద్యుత్ సవరణ చట్టాన్ని యధాతథంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు పూనుకుంటుంది. నాలుగు లేబర్ కోడ్ల అమలుకు పూనుకుంటుంది. ఈ క్రింది సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యవసాయ కార్మిక కౌలు రైతుల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలను మరింత ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. 1.ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను రద్దు చేసుకోవాలి. 2. రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధరలు అమలు చేయాలి, పంటలకు ఉచిత భీమాను ప్రకటించాలి. 3. రైతులపై ఉన్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలి. 4. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయదలచిన లేబర్ కోడ్లను నిలిపివేయాలి. 5. వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీని వెనక్కి తీసుకోవాలి, వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీల చొరపాటుకు అవకాశం ఇచ్చే డిజిటల్ అగ్రిమిషన్ విధానాన్ని రద్దు చేయాలి. 6. ఉపాధి హామి పథకాన్ని బలపరచాలి. రోజు వేతనం రూ. 600/-లు, 200 రోజులు పని అమలు చేయాలి. 7. కౌలు రైతులకు యజమానితో నిమిత్తం లేకుండా కార్డులు, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి. 8. మత సామరస్యాన్ని, లౌకిక ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం. 9. జిల్లాలో ఉన్న మెట్ట భూములకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు ఇవ్వాలి. 10. ప్రభుత్వ భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులందరికి 2013 చట్టాన్ని అమలు చేసి బాధిత రైతులందరికి నష్టపరిహారం ఇవ్వాలి.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని స్కూటర్ నిరసన ర్యాలీ.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మిక హక్కుల హరించే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని నేడు దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన స్కూటర్ ర్యాలీ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో "భారీ స్కూటర్ ర్యాలీ "మోకాళ్ళ మీద నిరసన" తెలిపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎండగట్టడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి .సుంకయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి మోటా రాముడు ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ కార్యదర్శి జి .అబ్బాస్ అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిలేఖ లు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల జాతీయ సమితి పిలుపుమేరకు నిరసన ఉద్దేశించి డోన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంఘం చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులు హరించే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలను చేయడం కోసం పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలు లేని సమయంలో చర్చించకుండా ఏకపక్షంగా చట్టాలు చేయడం అన్యాయమని ఆగ్రహించారు. వేతన పెంపుదల కోసం సమ్మె చేసే హక్కులు కోల్పోవడం పని గంటల పెంచడం పనికి భద్రత లేకపోవడం ఇలాంటి అనేక కార్మికులు హక్కులకు నోచుకోక కార్మికులు బానిసల్లాగా ఉండాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు అంతే కాకుండా దేశానికి అన్నం పెట్టే రైతులు వారికి భూమీ మీద హక్కులు లేకుండా వ్యవసాయాన్ని కూడా ప్రైవేటీకరించడం పండిన పంటను అమ్ముకొనుటకు హక్కులు లేకుండా కార్పొరేట్కరణ చేయడం ఇంత దుర్మార్గమైన చట్టాలు తెస్తున్నారు దీనికి నిరసనగా రైతులు ఢిల్లీ నగరంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్య హక్కులకు పూర్తిగా విరుద్ధమని వారన్నారు ప్రజాస్వామ్యాన్ని రక్షించండి రాజ్యాంగాన్ని కాలువస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్లో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కనీస వేతనం అమలు చేయాలని ఫిబ్రవరి లో ప్రారంభమవుతున్న బడ్జెట్ సమావేశాల్లో చెమటోడ్చి సంపద సృష్టిస్తున్న శ్రమజీవులు కష్టజీవులకు సంపదలో వాటా పంపిణీ చేయాలని కార్పొరేట్ కబంధహస్తాల్లో ఉన్న దేశ సంపదను పంపిణీ చేయాలని వారి డిమాండ్ చేశారు. హమాలిన నాయకులు భాస్కర్ ఈ కార్యక్రమంలో అనేక మంది కార్మికులు స్కూటర్ ర్యాలీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామకృష్ణ హై స్కూల్ కు ఆర్వో వాటర్ ప్లాంట్ ను అందించిన కెనరా బ్యాంక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26: జనవరి 26, 2025 సామాజిక బాధ్యత కార్యక్రమాల భాగంగా, కెనరా బ్యాంక్ రామకృష్ణ హైస్కూల్, సంజీవ్ నగర్కు ఆర్ఓ వాటర్ ప్లాంట్ను అందించింది. నంద్యాల టెక్కే బ్రాంచ్ సీనియర్ మేనేజర్ శ్రీ బి. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం 400కుపైగా విద్యార్థులు మరియు సిబ్బందికి శుభ్రమైన త్రాగునీటిని అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మరియు శుభ్రతను మరింత మెరుగుపరచడానికి తోడ్పడుతుంది.
ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఉంది. ఎందుకంటే కెనరా బ్యాంక్ కర్నూలు ప్రాంతీయ కార్యాలయ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ శ్రీనివాస్ కుమార్ ఆ స్కూల్ పూర్వవిద్యార్థి ఆయన చొరవ వల్ల ఈ విలువైన వనరును విద్యార్థులకు అందించడం సాధ్యమైంది. స్కూల్ సంచాలకులు శ్రీ ఎన్. మోహన్ కుమార్ కెనరా బ్యాంక్కు కృతజ్ఞతలు తెలియజేసి, ఈ కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్యం మరియు అధ్యయనంపై దృష్టిని మెరుగుపరచడంలో ఎలా సహాయపడుతుందో హైలైట్ చేశారు. ఈ ప్రయత్నం కెనరా బ్యాంక్ యొక్క సామాజిక బాధ్యతకు కట్టుబాటు మరియు స్థానిక సమాజాలలో జీవన నాణ్యత మరియు విద్యను మెరుగుపరచడం వంటి లక్ష్యాలను మరింతగా చూపిస్తుంది.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల సమాహారమే ఈ గణతంత్ర దినోత్సవం.

**-స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు వెళ్లాలి.**
**-క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేత.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 26:
భారతదేశానికి రాజ్యాంగం జనవరి 26న అమల్లోకి వచ్చిన రోజుగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని ఎన్ఎండీ ఫయాజ్ తెలిపారు.
నంద్యాల పట్టణంలోని ఫరూక్ నగర్ లో ఉన్న ఉస్మానియా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు , ది కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ , భీమవరం రోడ్డులో ఉన్న అల్వూర్ ఖాన్ ఈద్గా నందు జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని త్రివర్ణ పతాకం ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు.. మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తుచేస్తుందని ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని, ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందన్నారు. మనమందరం గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి మన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన మన స్వాతంత్ర్య సమరయోధుల కృషిని గుర్తించడం కోసం మనలో ప్రతి ఒక్కరి బాధ్యతను ప్రతిబించాలన్నారు.
గణతంత్ర దినోత్సవం భారతదేశంలోని ప్రతి పౌరుడి స్వరానికి నిజంగా విలువనిచ్చే గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశం శాంతి, సమానత్వం, న్యాయంతో అభివృద్ధి చెందుతూనే ఉందన్నారు. విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు శాంతియుతంగా సహజీవనం చేసే అపారమైన వైవిధ్యభరితమైన భూమి. గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, లాంటి ఎందరో మహనీయుల త్యాగల ఫలితంగా స్వాతంత్ర్య



వచ్చిందని ఈ తరం విద్యార్థులు, యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా జాతీయ జెండాను ఎగురవేశారు. క్రీడల్లో విజేతలైన వారికి ఎన్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు చేతులమితగా బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదవాలి

**-ఎస్సై రామ్మోహన్ రెడ్డి చేయూత.**



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి26:ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 140 గ్లాసులు, ప్లేట్లు అందజేసి చేయూతనిచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలన్నారు. భవిష్యత్తుకు ఆసరాగా నిలిచిప్రతిభావంతులుగా నిలవాలని తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా, దృఢ సంకల్పంతో వాటిని అధిగమించి, ఆసక్తి ఉన్న రంగాలలో ముందుకు సాగడం ద్వారా, మంచి ప్రతిభావంతులు కావచ్చని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అంబమ్మ, ఉపాధ్యాయులు,ఎస్సై ని ఘనంగా సన్మానించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ జనవరి 26:
జాతీయ పతాకాన్ని ఎగురవేసిన నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు అనంతరం సిబ్బందికి శు భాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూనేడు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలు అర్పించడం ద్వారా భారతదేశానికి స్వాతంత్రం లభించిందని అనంతరం సర్వసత్తాక ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా 1950 జనవరి 26వ తేదీన భారతదేశం రిపబ్లిక్ గా ఏర్పాటు కావడం జరిగిందని తద్వారా ప్రతి ఒక్కరికి ఆడ మగ బేధం లేకుండా పౌరుడుకి రాజకీయ,ఆర్థిక ,సామాజిక సమానత్వం పొందుకొనేందుకు అవకాశం లభించింది. ప్రజలందరినీ సమానంగా గౌరవించాలి. పోలీస్ డిపార్ట్మెంట్ వద్దకు ప్రజలు ఎవరు వచ్చినా వారితో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి చట్ట ప్రకారం న్యాయం న్యాయం జరుగుతుంది అనే నమ్మకాన్ని కల్పించాలి. పోలీస్ ఉద్యోగం అనేది ఎంతో గౌరవప్రదమైనదని బాధ్యతలతో కూడుకున్నదని కావున ప్రజలకు రక్షణ కల్పించే విషయంలో రాసి లేకుండా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, జిల్లా పరిపాలన విభాగం మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



# నలభై ఏళ్ల ప్రజాసేవకు పద్మశ్రీ...

## మందకృష్ణ కు సముచిత గౌరవం.



- -ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.
- -అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత.
- -ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త, వికలాంగుల పెన్షన్ల ప్రదాత.
- -వృద్దులు, వితంతువుల బతుకులకు దిక్సై, తెలంగాణ అమరుల కుటుంబాల భరోసై..
- -తెల్ల రేషన్ కార్డుదారుల అన్నం మెతుకై..
- -ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన శ్రీ మంద కృష్ణ మాదిగ.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 26: 40 ఏళ్ల ప్రజా జీవితం 30 ఏళ్ల సామాజిక ఉద్యమం అంటరాని జాతి ఆత్మగౌరవం నేర్పిన నేత, దళిత కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల ఫలాలు అందరికీ అందాలనే సంకల్పంతో మొక్కవోని దీక్షతో ఎమ్మార్పీఎస్ ను స్థాపించి అన్ని వర్గాల ప్రజల మనసు గెలుచుకున్న ప్రజా నేత మందకృష్ణ మాదిగ అన్న కు పద్మశ్రీ అవార్డు ప్రకటించటం పట్ల దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా నాయకులుసిహెచ్ బ్రహ్మం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆళ్లగడ్డలో మాట్లాడుతూముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు.ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని,నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన శ్రీ మంద కృష్ణ మాదిగ ని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలుఇది మాదిగలకు , అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టం ఘట్టం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ లోకేష్.... ఆల్ ఈజ్ వెల్ !



ఆంధ్ర ప్రగతి జనవరి 26:

ఇటీవల కాలంలో తెలుగు తమ్ముళ్ళ ఉప ముఖ్యమంత్రి నినాదం కొంత రాజకీయ అలజడి సృష్టించింది. నారా లోకేష్ కి అర్జెంటుగా ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ప్రమోట్ చేయాలని వరసబెట్టి సీనియర్ జూనియర్ తమ్ముళ్ళు అంతా కోరస్ గా ఈ నినాదాన్ని అందుకున్నారు. దాని మీద సోషల్ మీడియాలో రచ్చ రచ్చ అయింది.

వ్యవహారం శృతి మించి పోయింది అని గ్రహించిన తెలుగుదేశం జనసేన పార్టీలు రెండూ తమ క్యాడర్ కి కీలక ఆదేశాలు జారీ చేశాయి. ఉప ముఖ్యమంత్రి అంశం మీద మాట్లాడవద్దు అంటూ హెచ్చరించాయి. దాంతో వివాదం తాత్కాలికంగా చప్పబడిపోయింది. ఉంటే ఈ ఇష్యూ తరువాత 76 వ గణతంత్ర వేడుకలు ఆ మీదట గవర్నర్ అబ్దుల్ నజీర్ రాజ్ భవన్ లో ఇచ్చిన ఎట్ హోం కార్యక్రమంలో పవన్ లోకేష్ పరస్పరం ఆహ్లాదకరమైన వాతావరణంలో పలకరించుకుని మాట్లాడుకున్నారు. ఇద్దరి మధ్యన నవ్వులు పువ్వుల్ విరిసాయి. ఇద్దరూ ఒకరి మీద ఒకరు అభిమానంగా ఆప్యాయంగా ఉన్నట్లుగా విజువల్స్ బయటకు వచ్చాయి. దానిని చూసిన వారు అంతా ఆల్ ఈజ్ వెల్ అని అనుకునే లాగా ఉంది. ఇక విజయవాడ పేరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన రిపబ్లిక్ వేడుకలకు మొదట నారా లోకేష్ వచ్చారు. ఆయన అందరినీ పలకరించుకుంటూ వెళ్ళారు. ఇక ఆయన తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వచ్చారు. ఇక వేదిక మీద చంద్రబాబు పవన్ లోకేష్ ముగ్గురూ పక్క పక్కనే ఆసీనులు అయ్యారు. చంద్రబాబు పవన్ మాట్లాడుకుంటూ కనిపించారు. అలాగే పక్కనే ఉన్న లోకేష్ తో పవన్ ఏదో విషయం మీద మాట్లాడుతూ కనిపించారు. ఇద్దరూ అనేక విషయాలు మాట్లాడుకున్నట్లుగా కనిపించారు. కట్ చేస్తే ఈవెనింగ్ రాజ్ భవన్ లో గవర్నర్ ఇచ్చిన తేనీటి విందు కార్యక్రమంలో కూడా ఒకే టేబిల్ వద్దనే పవన్ లోకేష్ చంద్రబాబు కూర్చున్నారు. అంతా కలసి మొత్తం కార్యక్రమాన్ని అహ్లాద పూర్వకమైన వాతావరణంలో తిలకించారు. దీనిని చూసిన వారు ఈ ముగ్గురూ సజావుగా ఉన్నారు కూటమి ప్రభుత్వంలో ఎలాంటి పొరపొచ్చాలు లేవు. నాయకుల మధ్యన ఎలాంటి గ్యాప్ అన్నది లేదు అని అనుకుంటున్నారు. అలాగే అగ్ర నేతల వైఖరి కూడా ఉంది. ఇక టీడీపీ కూటమిని ఎవరు విచ్చిన్నం చేయాలని చూసినా లేక గ్యాప్ ని కావాలని పెట్టాలని చూసినా వారు ఏ విధంగానూ సక్సెస్ కాలేరని ఈ నేతల తీరు అర్ధమయ్యేలా చేసింది. ఇక అయిదేళ్ళ పాటు ఎలాంటి అరమరికలు లేకుండా ఈ పొత్తు కొనసాగుతుందని మళ్ళీ పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్తామని జనసేన టీడీపీ ఇప్పటికే ఒక క్లారిటీ మీద ఉన్న వేళ చిన్న విషయాలు ఏవీ పెద్ద రచ్చకు దారి తీయవని మరోసారి రుజువు అయింది అంటున్నారు.

# కర్తవ్యపథ్‌లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

న్యూఢిల్లీ : భారత 76 గణతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో మనదేశ సైనిక పాటవం, ఆయుధ శక్తి సు స్పష్టమైంది. కర్యవ్యపథ్‌లో జరిగిన పరేడ్‌లో భారతీయ సంస్కృతి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన ప్రగతితో పాటు, వివిధ రంగాల్లో సాధించిన ఘన విజయాలు ఇండోనేషియా ప్రెసిడెంట్ ప్రబో వో సుబియాంతో సమక్షంలో తేటతెల్లం అయ్యా యి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాంప్రదాయ గు ర్రపు బగ్గీలో ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా వచ్చిన ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతోతో కలిసి కర్తవ్య పథ్ చేరుకున్నారు. రాష్ట్రపతికి, సుబియాంతోకు ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఇతర కేంద్ర మంత్రులు ఘన స్వాగతం ప లికారు. త్రివిధ దళాల అధిపతులు, దౌత్య ప్రతినిధులు, సీనియర్ అధికారులు పెద్దఎత్తున ఆదివారంనాటి రిపబ్లిక్ డే పరేడ్ కు హాజరయ్యారు. వారికి విమాన శ్రేణి, త్రివర్ణపతాకం రెపరెపలాడుతుండగా, హెలికాప్టర్లు స్వాగతం సమర్పించాయి.మొదట్లో దేశం వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన దాదాపు ఐదువేల మంది గిరిజన, జానపద కళాకారులు కనువిందు చేస్తూ,దాదాపు 45 విభిన్న నృ త్య రూపాలను ప్రదర్శించారు. అతిథులను అలరించారు. సంగీత నాటక అకాడమీ ఆవిష్కరించి న 'జయతి జయ మమ భారతం' అనే సాంస్కృతిక కార్యక్రమం 11 నిముషాల పాటు సాగింది. గిరిజన మహా నాయకుడు బిర్సా ముండాకు నివాళులర్పిస్తూ దేశ సాంస్కృతి, సంప్రదాయాలకు అ ద్దంపడుతూ ఈ ప్రదర్శన సాగింది. ప్రయాగ్ రాజ్ లో ఘనంగా జరుగుతున్న మహాకుంభ మేళాను గుర్తు చేస్తూ ప్రత్యేక శకటాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కోటి కొప్పాక బొమ్మలతో కూడిన శకటం, వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన ప్రత్యేక శకటాలు, కేంద్ర మంత్రిత్వశాఖలు ఏర్పాటు చేసిన శకటాలు వరుసగా అలరించాయి. బుద్ధ భగవాను ని చిత్రంతో బీహార్ శకటం, కేంద్ర పునర్వినియో గ ఇంధన మంత్రిత్వశాఖ శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



అనంతరం భారత రక్షణదళం పాటవ ప్రదర్శనలో బ్రహ్మోస్, పినాక, ఆకాశ్ తో సహా ఆస్త్ర సంపద, ఆర్మీ యుద్ధ పర్యవేక్షన వ్యవస్థ సంజయ్, డిఆర్ డీఓ రూపొందించిన ఉపరితలం నుంచి ఉపరితలంపై ప్రయోగించే ప్రళయ్ వ్యూహాత్మక క్షిపణులును తొలిసారిగా రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రదర్శించారు. టి -90 భీష్మ యుద్ధ టాంక్ లు, ఆయుధ వాహక వాహనం శరద్, నాగ్ శిక్షణి వ్యవస్థ, రాకెట్ లాంచింగ్ వ్యవస్థ అగ్నిబాట్, బజ్ రంగ్, ఇతర ప్రత్యేక వాహన శ్రేణి పరేడ్ లో సాగాయి. ఈ రిపబ్లిక్ దినోత్సవ థీమ్ స్వర్ణిమ్ భారత్, విరాసత్, వికాస్‌ను ప్రతిబించిచే ప్రరదర్శన కర్తవ్యపథ్ లో సాగింది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భం కూడా ఈ ఉ త్సవాలలో ప్రతిబింబించింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదిస్తే,, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. సారే జహాసే అచ్చా.. అన్న గీతాన్ని వివిధ వాద్యాలతో వాయిస్తుండగా 300 మందికి పైగా సాంస్కృతిక కళాకారులు అతిథులను అలరిస్తూ.. పరేడ్ గా సాగారు. కార్గిల్ యుద్ధవీరులు- ఇద్దరు పరమ్ వీర్ చక్రా అవార్డు గ్రహీతలు, సుబేదార్ మేజర్, రిటైర్డ్ కెప్టెన్ యోగేంద్ర సింగ్ యా దవ్, సుబేదార్ మేజర్ సంజయ్ కుమార్, అశో క్ చక్ర అవార్డు గ్రహీత లెఫ్టినెంట్ కల్నల్ జస్ రా మ్ సింగ్ ఈ పరేడ్‌లో పాల్గొనడం విశేషం. చివ ర్లో కెప్టెన్ అశిష్ రాణా నాయకత్వంలో డేర్ డెవి ల్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కెప్టన్ డిం పుల్ సింగ్ భట్టి ఆధ్వర్యంలో



మరో ప్రదర్శన సా గింది. సైనిక జవాన్లు మోటర్ సైకిల్ పై విన్యాసా లు చేస్తూ.. మంత్ర ముగ్ధులను చేశారు. అంతకు ముందు ప్రధాని మోడీ జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమర వీరులకు నివాళులు అర్పించారు.

ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం నాడు వే ర్వేరు రంగుల, స్టైల్ల తలపాగాలతో చూపరులను ఆకట్టుకుంటున్నారు. ఈ సారి ఆయన పసుపు, ఎరుపు స్ట్రయిప్‌లు ఉన్న తలపాగ, పెద్ద గోధుమ రంగు జాకెట్‌తో అలరించారు. 76వ గణతంత్ర దినోత్సవం నాడు ఆయన తెల్లటి కుర్తా,పైజామా, తలపాగతో కనిపించారు. గత సంవత్సరం (2024) గణతంత్ర దినోత్సవం నాడు ఆయన బహురంగులు బంధనీ ప్రింట్ తలపాగ ధరించారు. బంధనీ తలపాగలను గుజరాత్, రాజస్థాన్‌ల లో విరివిగా వాడుతుంటారు. 2023లో మోడీ రాజస్థానీ బహురంగుల త లపాగను ధరించారు. 2019లో కూడా బహురంగుల తలపాగను ధరించారు. ఆయన తొలిసారి ప్రధాని అయిన 2014లో ఎర్రటి జోధ్‌పురి 'బంధేజ్' తలపాగను ధరించారు. 2015లో పసుపు రంగు తలపాగ, 2016 లో పింక్‌ఎల్లో తలపాగను ధరించారు. 2017లో పసుపు, ఎరుపు తలపాగను, 2018లో కాషాయ రంగు తలపాగను మోడీ ధరించారు. ప్ర తి గణతంత్ర దినోత్సవం నాడు ఆయన ధరించే వేర్వేరు తలపాగలు ప్రజల ను ఆకట్టుకుంటున్నాయి. 2022లో మాత్రం ఉత్తరాఖండ్‌కు చెందిన సాం ప్రదాయిక టోపీని ధరించారు. దానిపై బ్రహ్మకమలం గుర్తు ఉండింది.

# మోడీ సర్కార్ మీద రేవంత్ గరం గరం

కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మీద తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వ సారధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గరం గరం అవుతున్నారు. గణ తంత్ర దినోత్సవ వేళ ఆయన ప్రసంగాలు హాట్ హాట్ గా సాగాయి. కేంద్రం తెలంగాణకు తీరని అన్యాయం చేస్తోంది అని ఆయన ఆరోపిస్తున్నారు ప్రతీ ఏటా గణతంత్ర వేడుకల సందర్భంగా కేంద్రం ప్రకటించే పౌర పురస్కారాల విషయంలో తెలంగాణాను అసలు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈసారి రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి ఏడు పద్మాలు వచ్చాయి. అందులో ఒకటి పద్మవిభూషణ్ అయితే మరొకటి పద్మ భూషణ్. అయిదు పద్మశ్రీలు. ఇక తెలంగాణాకు రెండు పద్మలౌ దక్కితే ఏపీకి అయిదు వచ్చాయి. దీని మీద ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఎంతో మంది ప్రతిభావంతులు పేర్లను సిఫార్సు చేస్తూ తమ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించిందని చెప్పారు. అయినా కేంద్రం పట్టించుకోలేదని అన్నారు. పొరుగున ఉన్న ఏపీకి అయిదు పద్మాలు ఇచ్చారు ఓకే. అందులో ఒకటి తగ్గించి నాలుగు అయినా తెలంగాణాకు ఇవ్వలేకపోయారా అని ప్రశ్నించారు. దీని మీద కేంద్ర ప్రభుత్వానికి త్వరలో లేఖ రాయనున్నట్లుగా ఆయన తెలిపారు.

ఇక చూస్తే మరో అంశం మీద కూడా ఆయన మోడీ ప్రభుత్వం మీద ఫైర్ అయ్యారు. దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలకూ నియమించే ఉప కులపతులను ఇక మీదట రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా కేంద్రమే నియమించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. దీని వల్ల రాష్ట్రాల అధికారాలు కేంద్రం లాగేసుకుంటోందని ఆయన ఫైర్ అయ్యారు.వర్శిటీల విషయంలో రాష్ట్రాల హక్కులను కేంద్రం ఎలా తీసుకుంటుందని ఆయన ధ్వజమెత్తారు. యూజీసీల ద్వారా కేంద్రం పెత్తనం చేయడానికి చూడడం తగదని అన్నారు. ఈ మేరకు యూజీసీ రూపొందిస్తున్న కొత్త నిబంధనలు రాజ్యాంగం మీద దాడి చేయడం లాంటిదే అని అన్నారు.

విశ్వవిద్యాలయాలు చైతన్యానికి కేంద్రాలు అని అక్కడ ఉప కులపతులుగా ఎవరిని నియమించాలి అన్నది రాష్ట్రాలు ప్రాంతీయంగా ఆలోచించుకుని తీసుకునే నిర్ణయంగా ఉంటుందని ఆయన చెప్పారు. రాష్ట్రాలకు ఉన్న అధికారాలు తీసుకోవడం సబబేనా అని ఆయన ప్రశ్నించారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో అధికార విభజన అన్నది స్పష్టంగా ఉందని గుర్తు చేశారు. ఒక్కోటిగా రాష్ట్రాలకు ఉన్న అధికారాలను కేంద్రం గుంజుకోవాలని చూస్తే ఎలా అని ఆయన నిలదీశారు. ఇలాగే పరిస్థితి కొనసాగితే రాష్ట్రాలు నామమాత్రం అవుతాయని అన్నారు. దీని మీద సాటి సీఎంలతో కలసి పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మొత్తానికి రేవంత్ రెడ్డి కేంద్రం మీద మోడీ ప్రభుత్వం మీద గట్టిగానే గరం గరం అవుతున్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక









## మనదే ఇదంతా..
## రవితేజ 'మాస్ జాతర' గ్లింప్స్ రిలీజ్

మాస్ మహరాజా రవితేజ హీరోగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. నేడు రవితేజ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు చిత్రబృందం శుభాకాంక్షలు తెలుపుతూ.. 'మాస్ జాతర' అంటూ గ్లింప్స్ రిలీజ్ చేశారు.టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంది ఈ గ్లింప్స్. చాలా రోజుల తర్వాత పాత రవితేజ కనిపించబోతున్నాడని.. రవితేజ అభిమానులు కోరుకునే అన్ని అంశాలుంటాయని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.

## హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు
## సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర లుక్

టాలీవుడ్ యాక్టర్ నవ దళపతి సుధీర్ బాబు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ జటాధర . తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. రిపబ్లిక్ డే సందర్భంగా వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. పాపులర్ జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కానుంది. యాక్షన్‌తో నిండిన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే జటాధార మీ మనసును కదిలించబోతుంది. షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అంటూ రిపబ్లిక్ డే సందర్భంగా అప్‌డేట్ అందించారు మేకర్స్. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే నిర్మాణ విలువలతో సినిమా ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్ బాబు. ఈ సారి రూటు మార్చి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.



## హ్యాపీ రిపబ్లిక్ డే అంటూ అర్జున్ సర్కార్ సెల్యూట్..

### హిట్ 3 లుక్‌తో నాని థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ప్రాంఛైజీ హిట్ 3 ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే.మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి. భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. HIT 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## అఖండ 2 నుంచి ప్రగ్యా జైస్వాల్ ఎందుకు తప్పుకుంది..?

అఖండ 2లోకి కొత్త హీరోయిన్ వచ్చింది.. ఆల్రెడీ ఉన్న హీరోయిన్ వెళ్లిపోయింది. దాంతో నందమూరి అభిమానుల్లోనే కాదు బయట కామన్ ఆడియన్స్‌లో కూడా అనుమానాలు మొదలయ్యాయి. బాలయ్య హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న అఖండ 2 షూటింగ్ లో వేగంగా జరుగుతుంది. అక్కడే కొన్ని కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు బోయపాటి. ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది.బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది. సినిమాలో ఈమె 17 ఏళ్ళ అమ్మాయికి తల్లిగా నటించాల్సి ఉంది.. ఇలా చేస్తే తన ఇమేజ్ మారిపోతుందనే భయంతోనే ఈమె తప్పుకుందని తెలుస్తుంది. అఖండలో ఉన్న చిన్నపాప పెరిగి పెద్దైన తర్వాత ఆమెకు ఓ సమస్య వస్తే.. అప్పుడు మాటిచ్చి వెళ్లిపోయిన అఖండ మళ్లీ వెనక్కి వచ్చి ఆ సమస్యను ఎలా తీరుస్తాడు అనే కథతోనే అఖండ 2 వస్తుంది. అంత పెద్ద అమ్మాయికి అమ్మగా చేస్తే కెరీర్‌లో ఇబ్బందులు వస్తాయనే ప్రగ్యా ఈ సినిమా నుంచి తప్పుకుందని వార్తలొస్తున్నాయి. మరి ఆ 17 ఏళ్ళ అమ్మాయి తల్లిగా సంయుక్త మీనన్ ఎలా సెట్ అవుతుందో చూడాలిక.



## 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు.రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రోడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.